# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 12 జనవరి 2025




వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ...

## వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనవరి 11 ప్రభాత వార్త



వాహనదారులు హెల్మెట్ ధరించి, సీట్ బెల్ట్ వేసుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.సంక్రాంతి పండుగకి దూరప్రాంతాల నుంచి బైక్ లేదా కార్లలో తమ ఊరికి వెళ్తున్న వాళ్ళు జాగ్రత్తగా రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ వెళ్లాలన్నారు. మీ కోసం మీఇంటి వద్ద తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కచెల్లలు, భార్యపిల్లలు, బంధుమిత్రులు, ఎదురు చూస్తూ ఉంటారని బైక్ పై వెళ్తున్న వాళ్ళు హెల్మెట్, కార్ లో వెళ్ళే వాళ్ళు సీట్ బెల్ట్ తప్పక ధరించాలన్నారు. పండుగ ప్రతి సంవత్సరం వస్తుంది. కానీ ప్రాణం పోతే తిరిగి రాదని వాహనదారులను హెచ్చరించారు.

### స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న

# త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకం

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనవరి11 ప్రభాతవార్త

స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు వడ్డె ఓబన, 11 జనవరి 1807న నంద్యాల జిల్లా, సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో జన్మించారు. ఆయన వడ్డె సుబ్బన్న మరియు సుబ్బమ్మ దంపతులకు జన్మించారని, వడ్డె ఓబన్న గ్రామ రక్షకునిగా (తలారి) గా పని చేసే వారన్నారు.వడ్డే ఓబన్న స్వాతంత్ర సమరయోధుడు యుద్ధ వీరుడు సర్వ సైన్యాధ్యక్షుడు గెరిల్లా యుద్ధ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి సర్వ సైన్యాధ్యక్షుడుగా ఉండి ఆనాటి బ్రిటిషర్లపై అక్రమ పన్ను వసూళ్లకు పాల్పడుతున్నందుకు మన దేశం స్వాతంత్రం కొరకు ఆనాడే పోరాడి ప్రాణ త్యాగాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పరుగు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి మండిపల్లి

## ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషం

కడప జనవరి,11: ప్రభాతవార్త

స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకం అని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్ నందు జిల్లా బిసిసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వడ్డె ఓబన, 11 జనవరి 1807న నంద్యాల జిల్లా, సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో జన్మించారు. ఆయన వడ్డె సుబ్బన్న మరియు సుబ్బమ్మ దంపతులకు జన్మించారని, వడ్డె ఓబన గ్రామ రక్షకునిగా (తలారి) పని చేసారని అయితే, బ్రిటీష్ పాలనతో గ్రామ రక్షకుల జీతాలు రద్దు చేయబడిన తరువాత, రైతులపై అధిక పన్నులు విధించడం ప్రారంభం కావడంతో, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైందని అన్నారు. 1845 సం లో వడ్డె ఓబన్న ఈ ఉధ్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన సుమారు 9,000 మంది సైనికులతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టారని చెప్పారు.. ఈ ఉద్యమం శ్రీ ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి నేతృత్వంలో సాగిందని ఈ ఉద్యమం ముఖ్యంగా రైతుల హక్కులను రక్షించడానికి, వారి న్యాయం కోసం పోరాడటానికి మరియు బ్రిటిష్ అధికారానికి వ్యతిరేకంగా నినాదం చేస్తూ సాగిందని అన్నారు. 1846 జూలై 10న, కోవెలకుంట్ల తహసిల్దార్ కార్యాలయం మరియు ఖజానా పై దాడి చేసిన తరువాత, వడ్డె ఓబన్న నేతృత్వంలో గ్రామస్తులు ఆ స్థలంలోని ఖజానా నిధులను సర్వత్రా పీడనకు గురైన రైతులకు పంపిణీ చేసారు. ఈ ఘటనకు ప్రతిగా, బ్రిటిష్ అధికారులు జాన్ కోక్రెన్ నేతృత్వంలో తిరుగుబాటుదారులపై పోరు ప్రకటించారని అన్నారు. జూలై 23 నుండి అక్టోబర్ 6 వరకు జరిగిన అనేక యుద్ధాలలో, వడ్డె ఓబన్న తన సైన్యంతో కలిసి ధైర్యంగా పోరాడారు. ఆయన సైన్యంలో వడ్డె, బోయ, యానాది, చెంచు వంటివారు భాగస్వాములుగా ఉన్నారన్నారు. కానీ, అనేక కష్టాలు, వంచెనల మధ్య బ్రిటిష్ దండలను ఎదుర్కొంటూ పోరాటం సాగించారని అన్నారు. శ్రీ వడ్డె ఓబన్న గారు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటంలో ఒక కీలక పాత్ర పోషించారు. ఆయన నేతృత్వంలో జరిగిన ఉద్యమం, 1857లో జరిగిన స్వాతంత్ర్య సమరానికి ముందు భారతదేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచిందని చెప్పారు. తొలి నుండి, వడ్డె ఓబన్నగారు పేద రైతులు, గ్రామస్తుల హక్కులను కాపాడటానికి, వారికి న్యాయం చేయాలని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించేందుకు తమ ప్రాణాలను అర్పించారని ఆయన పోరాటంలో వడ్డె, బోయ, యానాది, చెంచు వంటి ఇతర సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు కూడా పాల్గొని సహకరించారని తెలిపారు. ఈ పోరాటం స్వాతంత్ర్య సాధనలో ముఖ్యమైన ఒక అధ్యాయంగా నిలిచి, వడ్డె ఓబన్నగారిలో ఉన్న ప్రజాస్వామ్య విలువలను మరియు వారి ధైర్యం ప్రజలకు తెలియవచ్చినదని తెలిపారు. ఈ క్రమంలో, తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా వడ్డెర సంఘంలో ఆయనకు ఉన్న గౌరవం మరింత పెరిగింది. ప్రజలు ఆయనను బ్రిటిష్ పాలను వ్యతిరేకంగా పోరాడిన వీరుడిగా, సామాన్యుల హక్కుల కోసం చేసిన పోరాటంలో నాయకుడిగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో, 2025 జనవరి 8న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 5, సా.ప. (ప్రొటోకాల్ బి) శాఖ ద్వారా ఒక సరికొత్త నిర్ణయం తీసుకుందని ప్రతీ సంవత్సరం జనవరి 11న "శ్రీ వడ్డె ఓబన్న జయంతి" ని అధికారికంగా జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ ఆదేశం శ్రీ వడ్డె ఓబన్నగారి వారసత్వాన్ని గౌరవించేలా, ఆయన త్యాగాలను, సమాజం కోసం ఆయన చేసిన సేవలను గుర్తించుకోవడం కోసం తీసుకోబడిందని అన్నారు. ఈ నిర్ణయం, 1857కు ముందు బ్రిటిష్ పాలను వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో వడ్డె ఓబన్నగారి పాత్రను ప్రజలకు మరింతగా పరిచయం చేస్తూ, ఆయన పోరాటానికి సముచిత గుర్తింపును అందిస్తుంది. ఇది కేవలం ఒక జయంతి జరుపుకునే విషయమే కాకుండా, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన స్వాతంత్ర్య పోరాటం, ఆగ్రహం, ధైర్యం, ప్రజా ప్రయోజనం కోసం చేసిన కృషికి నేటి తరం వారి మనస్సులలో గాఢమైన గుర్తింపును అందించే ఒక స్థిరమైన చర్యగా నిలుస్తుందని అన్నారు. ఈ నిర్ణయంతో శ్రీ వడ్డె ఓబన్నగారు చేసిన త్యాగాలు, ఆయన జీవితం యువతకు ఒక స్ఫూర్తిగా మారుతుంది. ఈ జయంతి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఇతర సాహసికులు, స్వాతంత్ర్య యోధుల పోరాటాల ప్రాముఖ్యతను కూడా ప్రజలకు తెలియజేస్తుందని చెప్పారు. 1846, అక్టోబరు 6 న ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని పట్టుకునేందుకు బ్రిటిష్ సైన్యం వేగంగా అడుగులు వేస్తుండగా, వడ్డె ఓబన్న గారు పీరుసోముల గ్రామ సమీపంలోని జగన్నాథస్వామి ఆలయం వద్ద ఒక యుద్ధంలో మరిణించినట్లుగా తెలుస్తున్నది. బ్రిటిష్ ఆఫీసర్ కెప్టెన్ నాట్ ఆయనను గాయపరిచారు. వడ్డె ఓబన్న తన ప్రజల కోసం, రైతుల కోసం, బ్రిటిష్ పాలనను అంతమొందించేందుకు చేసిన త్యాగం, దేశభక్తి, ధైర్యం ప్రజల హృదయాలలో నిలిచిపోయింది. ఆయన వీరత్వం మరింతగా తెలుగు రాష్ట్రాలలో గుర్తించబడింది. అక్టోబరు 6 న ఆయన మరణ వార్షికాన్ని, జనవరి 11న ఆయన జయంతిని వివిధ ప్రాంతాలలో చేస్తూ, ఆయనను గౌరవిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వడ్డె ఓబన్న భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక గణనీయమైన పాత్ర ను పోషించిన ముఖ్యమైన వ్యక్తి, ఆయన స్వరాజ్యం కోసం చేసిన కృషి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగించిన ఉద్యమం మరియు సామాన్య ప్రజల కోసం చేసిన పోరాటం ఇప్పుడు అందరిచే అనుసరించబడుతుంది. తొలుత స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి కృష్ణయ్య, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, స్టెప్ సీఈవో సాయి గ్రెస్ వడ్డెర కుల నాయకులు నారాయణ, రమణ, లింగమూర్తి, రమణ, బండారు వెంకటరమణ, వల్లెపు నాగేశ్వరరావు, సింహాద్రి, గండికోట వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



### సమస్యాత్మక ప్రదేశాలలో

## ఎర్రచందనం స్మగ్లర్ల కోసం కూంబింగ్



సిద్ధవటం, జనవరి 11, ప్రభాతవార్త:

సిద్ధవటం రేంజ్‌లోని రోళ్లబోడు, గొల్లపల్లి, సిద్ధవటం బీట్లలో సమస్యాత్మక ప్రదేశాలలో ఎర్రచందనం స్మగ్లర్ల కోసం కూంబింగ్ నిర్వహించినట్లు సిద్ధవటం రేంజర్ కళావతి తెలిపారు. కడప జిల్లా డీఎఫ్‌వో వినీత్‌కుమార్ ఆదేశాల మేరకు రేంజర్ కళావతి ఆధ్వర్యంలో రోళ్లబోడు, గొల్లపల్లి, సిద్ధవటం బీట్లలో సమస్యాత్మక ప్రదేశాలలో ఎర్రచందనం స్మగ్లర్ల కోసం శనివారం కూంబింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా ఎర్రచందనం స్మగ్లర్ల కోసం స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి కూంబింగ్ నిర్వహిస్తున్నామన్నారు. అటవీ సమీప గ్రామాల ప్రజలు అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు తెలపాలని ప్రజలకు కోరామన్నారు. ఈ కూంబింగ్ నందు గొల్లపల్లి డిప్యూటీ రేంజర్ కె.ఓబులేసు, గొల్లపల్లి ఫారెస్ట్ బీటు అధికారి అది విశ్వనాథ్, సిద్ధవటం ఫారెస్టు బీటు అధికారి పెంచల్‌రెడ్డి, బేస్ క్యాంప్ సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రవేత్త డాక్టర్ రామిశెట్టి శివశంకర్‌కు సన్మానం



పులివెందుల, జనవరి 11, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలోని నవనిర్మాన్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగరత్నం నాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన సంక్రాంతి సంబరాలలో పులివెందుల శాస్త్రవేత్త డాక్టర్ రామిశెట్టి శివశంకర్ ను ఘనంగా సన్మానించారు. డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా రైతులకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ సిబిఐ అధికారి జెడి లక్ష్మీనారాయణ , భారతీయం అధ్యక్షురాలు సత్యమణి , హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ నాగేశ్వరరావు పూజారి ,డాక్టర్ పూర్ణ శాంతి గుప్తా , మదన్ గుప్తా, మైనంపాటి శ్రీనివాసరావు , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రామిశెట్టి శివశంకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో క్షేత్ర వ్యవసాయ పరిశోధన ఫలితాలను ప్రతి చిన్న సన్నకారు సామాన్య రైతు సోదరులకు చేరవేస్తానని సభాముఖంగా తెలియ చేశారు.

## విశ్వంలో సంక్రాంతి వేడుకలు

కురబలకోట, జనవరి 11 ప్రభాతవార్త



కురబలకోట మండలం విశ్వం కళాశాలలో శనివారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి వేడుకలు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణం మకర సంక్రమం నుండి ఉత్తరాయన పుణ్యకాలం ప్రారంభమవుతుంది. కొత్త పంట చేతికంది రైతులకు ఎంతో ఆనందాన్ని ఇచ్చే పండుగ సంక్రాంతి. విద్యార్థులు మరియు అధ్యాపకుల సహకారంతో ఈ వేడుక జరిగింది. ఈవెంట్‌ని విజయవంతంగా నిర్వహించడానికి ప్రత్యేక నిర్వాహక కమిటీని ఏర్పాటు చేశారు. ప్రణాళికా దశలో వివిధ కార్యకలాపాలు జరిగాయి. ముగ్గులు పోటీలు, ఉట్టి కుండ బద్దలు కొట్టడం, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు మరెన్నోకార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంక్రాంతి ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రసంగించారు. రంగోలి పోటీ ఈ ఈవెంట్‌కు కళాత్మక నైపుణ్యాన్ని జోడించింది, ఎందుకంటే విద్యార్థులు క్లిష్టమైన రంగోలి డిజైన్‌లను రూపొందించారు, దీనిని న్యాయమూర్తుల బృందం నిర్ణయించింది. మరియు విన్నింగ్ హౌస్‌కు ట్రోఫీని ప్రదానం చేసింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ జే. రోజ్లిన్ ప్రియ గారికి మరియు అధ్యాపక బృందానికి, విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం ఎం. ప్రభాకర్ రెడ్డి గారు అభినందనలు తెలిపారు.

## లక్ష్మీ నరసింహ స్వామికి పంచలోహ కవచం వితరణ





గోపవరం, జనవరి 11 ప్రభాతవార్త ;

మండలంలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కి గ్రామానికి చెందిన క్రీ"శే" నల్లం. నరసింహులు సతీమణి లక్ష్మి నరసమ్మ వీరి కుమారుడు క్రీ"శే" నల్లం. బాలకృష్ణ(ఆర్మీ) సతీమణి అర్చన స్వామి వారికి లక్షా 30 వేల రూపాయలు విలువ చేసే పంచ లోక కవచం(తొడుగు) శనివారం వితరణగా అందించారు. వేద పండితుల ఆధ్వర్యంలో కవచ సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించి స్వామి వారికి అలంకరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ ఉన్న స్వామి వారు ఎంతో మహిమగల వారు అని స్వామి వారిని దర్శించుకోవడం వలన సకాలంలో అనుకున్న కొని పనులు నెరవేరాయి అని అందుకోసం స్వామివారికి మేము పంచలోహ కవచమును కైంకర్యం చేయడం జరిగినదని, మనస్ఫూర్తిగా స్వామివారిని నమ్మి స్వామివారికి మనం చేసే పూజలు చేయడం వలన ఎంతో ప్రయోజనం కలుగుతుందని స్వామివారిని పూజించడం వలన మాకు ఫలితం అందిందని తెలియజేశారు. తదనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు

## బాలిక ఆత్మహత్య

రామసముద్రం జనవరి 11ప్రభాతవార్త

మండలంలోని పదవ తరగతి చదువుతున్న ఓ బాలిక శనివారం ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన సుకన్య కూతురు కన్యాస్వరి 15 కర్ణాటకలోని సోమయాజుల పల్లెలో 10వ తరగతి చదువుతున్నది.శనివారం ఇంటివద్ద కూతురు పదేపదే సెల్ ఫోన్ చూస్తు ఉండడం గమనించి తల్లి మండలించింది.దీనితో మనస్తాపం చెందిన కన్యేశ్వరి పురుగులు మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. వెంటనే కన్యే శ్వరిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు.అయితే అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేశారు.అయితే మదనపల్లిలి లోని జిల్లా ఆసుపత్రికి చేరేలోపు మార్గమధ్యంలోని మృతి చెందినట్లు మృతురాలి తల్లి తెలిపారు.

## కొరముట్లను మర్యాదపూర్వకంగా కలిసిన వింగ్ అధ్యక్షుడు.



చిట్వేలి,జనవరి 11, ప్రభాతవార్త:

వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ప్రభుత్వ విప్,మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులను శనివారం తిరుపతిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు జిల్లా వైసీపీ యువజన విభాగ అధ్యక్షులు ఎలగచర్ల శివప్రసాద్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధికారంతోపాటు,రైల్వే కోడూరులో వైసీపీ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో పనిచేస్తామని తెలిపినట్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. చెప్పిన వాగ్దానాలు చేపట్టని కూటమిపాలన పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు.

## మదనపల్లె చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయానికి నాంది

4వ పేజీలో




## స్వాతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్నకు ఘన నివాళి



యర్రగుంట్ల జనవరి 11 ప్రభాతవార్త

స్వాతంత్ర సమ రయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా శనివారం నాలుగు రోడ్ల కూడలిలో వడ్డెర సేవా సమితి సంఘం, బీసీ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వడ్డెర, బిసి సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతు స్వాతంత్రం కోసం ఆంగ్లేయులతో పోరాటం చేసిన ప్రముఖ వ్యక్తులలో వడ్డే ఓబన్న ఒకరని ఆనాడు స్వాతంత్రం కోసం అల్లూరి సీతారామరాజుతో కలిసి వడ్డెర ఓబన్న కూడా ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. బ్రిటిష్ వారికి నిద్రలేకుండా చేసి భారత ప్రజల స్వాతంత్రం కోసం కృషిచేసి వీర మరణం పొందిన వ్యక్తి వడ్డెర ఓబన్న అని కొనియాడారు. జనసేన జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ జగదీష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు వడ్డే ఓబన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, భావితరాల వారికి ఆయన పోరాట ప్రతిమలు తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వడ్డే ఓబన్న ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆనాటి ఉద్యమకారుల చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకో వాలన్నారు. కార్యక్రమంలో వడ్డెర, బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పాల్గొన్నారు.

## రాయితీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

పీలేరు జనవరి 11 ప్రభాతవార్త ః

మండల పరిధిలోని ఈ బిసి, బి సి కాపు, కమ్మ, ఆర్యవైశ్య క్షత్రియ తదితర సామాజిక వర్గాల ప్రజలకు రాయితీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఇన్చార్జి ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ శనివారం తెలిపారు అర్హులైన వారు రేషన్ కార్డు ఆధార్ కార్డు ఆదాయ ధ్రువీకరణ పత్రం క్యాస్ట్ సర్టిఫికెట్ జత ఫోటోలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు దరఖాస్తులకు గడువు ఈనెల 16వ తేదీ వరకు చివరని ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు

## మినీ గోకులాలను ప్రారంభించినభూపేష్ రెడ్డి



యర్రగుంట్ల జనవరి 11 ప్రభాతవార్త

పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, కడప ఎన్డీఏ పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చదిపి రాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పెదనపాడు, తుమ్మలపల్లె గ్రామలల్లో మినీ గోకులాల షెడ్డును భూపేష్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం అమలు చేస్తున్న మినీ గోకులాల షెడ్ల నిర్మాణాలు పాడి రైతులకు వరం లాంటిదని అన్నారు. పాడి రైతులకు చంద్రబాబు చేయూత ఇస్తున్నారని అన్నారు. పల్లెలకు పూర్వ వైభవం దిశగా రైతుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి ఇన్చార్జ్ తప్పెట్ల మధుసూదన్ రెడ్డి, మండల కన్వీనర్ మేకల మోహన్ రెడ్డి ఎంపీడీవో వెంకట రమణయ్య గ్రామ మాజీ సర్పంచ్ శివారెడ్డి, కూటమి నాయకులు కత్తి ప్రతాపరెడ్డి, జంగం రెడ్డి,సుధాకర్ లతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

## దాతలను సత్కరించి సత్కరించిన ఫిట్ పర్సన్

బ్రహ్మంగారి మఠం, జనవరి 11 ప్రభాతవార్త



గ్రామ దేవతగా కొలువైన శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆలయం చుట్టూ నూతనంగా రేకుల షెడ్డు నిర్మాణాన్ని బళ్లారి ప్రాంతానికి చెందిన భీమినేని రంగయ్య భీమినేని విష్ణువర్ధన్ భీమినేని ప్రసాద్ భీమినేని భాస్కర్ నాయుడు సోంపల్లి రమేష్ మోదుపల్లి సుబ్బరాయుడు కలిసి ఆలయం చుట్టూ తమ సొంత వ్యయంతో చేపట్టారు అందుకుగాను ఆలయం అభివృద్ధికి సహకరించిన దాతలకు ముందుగా బ్రహ్మంగారి మఠం దేవస్థానం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ శ్రీ కనుమ పోలేరమ్మ తల్లి అమ్మవారి కి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి వారిని ఆలయ ప్రాంగణంలో శాలువా పూలమాలతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి ఎవరైనా సహకరించదలచిన దాతలు ఉంటే మఠన్ కార్యాలయంలో సంప్రదించగలరని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పూజారి ప్రసాద్ ఆలయ సిబ్బంది సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబెన్న వేడుకలు

రామసముద్రం జనవరి 11 ప్రభాతవార్త



మండల కేంద్రంలో వడ్డే ఓబన్న 218జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల వడ్డెర సంఘం అధ్యక్షులు రెడ్డెప్ప జిల్లా కార్యదర్శి ఆర్. రాంపల్లె వాలేప్ప దాసార్లపల్లె మంజు వడ్డెర కులసంఘం పెద్దలు ఆధ్వర్యంలో ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అధ్యక్షులు రెడ్డెప్ప, ఆర్. వాలేప్ప, మంజు,బిజెపి శ్రీనివాస్, మహేష్ వెంకటరమణ, పూజారి గంగప్ప, మంజునాథ్, యల్లప్ప, వెంకటప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మినీ గోకులాలను ప్రారంభించిన జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్

ముద్దనూరు జనవరి 11 ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకంలో నిర్మించిన మినీ గోకులాలు శనివారం ప్రారంభించారు. ముద్దనూరు మండలం నొస్సంవారి పల్లె గ్రామమునందు నిర్మించిన లబ్ధిదారు సారెడ్డి వెంకట సుబ్బమ్మ మినీ గోకులం ప్రారంభించిన జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముకుంద రెడ్డి, ఏపీఓ గంగయ్య, ఈసీ ఉజ్వల రెడ్డి, వెటర్నరీ డాక్టర్ హిమబిందు, పంచాయతీ కార్యదర్శి సౌభాగ్య లక్ష్మి, ఉపాధి హామీ సిబ్బంది, మండల నాయకులు, ప్రజలు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ ఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షులుగా నాయబ్ రసూల్

సిద్దవటం, జనవరి 11, ప్రభాతవార్త:



మండలంలోని మాధవరం-1 గ్రామానికి చెందిన షేక్ నాయబ్ రసూల్‌ను అన్నమయ్య జిల్లా వైసీపీ ఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షులుగా నాయబ్ రసూల్ నియమిస్తూ వైసీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా నాయబ్ రసూల్ మాట్లాడుతూ తనపట్ల నమ్మకం ఉంచిన వైసీపీ అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన ఎంపీ మేడా రఘునాథరెడ్డికి, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డికి, వైసీపీ నియోజకవర్గ నాయకులు మేడా మధుసూదన్‌రెడ్డి, ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన వైసీపీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఎన్‌ఓసితో సంబంధం లేకుండా విద్యుత్ మీటర్లు ఇవ్వాలి

బద్వేలు, జనవరి 11, ప్రభాత వార్త ;



గృహ నిర్మాణాలు చేపడుతున్న ప్రతి ఒక్కరికి ఎన్‌ఓసితో సంబంధం లేకుండా విద్యుత్ మీటర్లు ఇవ్వాలని సీపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు సంగటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం చుట్టుపక్కల మండలాల నుండే కాకుండా పక్క జిల్లాల నుండి కూడా ఉపాధి కోసం వేలాదిమంది వచ్చి పట్టణంలోనే స్థిర నివాసాలు ఏర్పరచుకుంటున్నారని, అలాగే పట్టణానికి అతి సమీపంలో సెంచరీ పరిశ్రమ రావడంతో స్థిరపడే వారి సంఖ్య ఎక్కువైందన్నారు. వేలాది రూపాయలు బాడుగలు చెల్లించలేక వారు తాము కష్టపడిన కొద్దిపాటి సొమ్ముతో స్థలాలు కొనుక్కుని గూడు నిర్మించుకుందామంటే ఆ నిర్మాణానికి అవసరమయ్యే పత్రాలు ఉన్నప్పటికీ రెవెన్యూ వారి నుండి ఎన్‌ఓసి తీసుకు రమ్మని విద్యుత్ అధికారులు వెనక్కి పంపుతున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు మరియు ఉన్నతాధికారులు సమీక్ష జరిపి తక్షణమే సంహరించుకోవాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ యమ్ ఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు చంద్రమోహన్ రాజు,జకరయ్య ఏరియా నాయకులు రామరాజు, సూరి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుక

సిద్దవటం, జనవరి 11, ప్రభాతవార్త:



మండలంలోని 11వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న గారి జయంతి వేడుక ఘనంగా జరిగింది. ఇన్‌ఛార్జి కమాండెంట్ డి.నాగేశ్వరప్ప ఆదేశాల మేరకు 11వ పోలీసు బెటాలియన్‌లో స్వతంత్ర్య సమర యోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుక జరిగింది. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలోని కర్నూలు జిల్లా నొస్సం వాసి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పీఎన్‌డీ ప్రసాద్, ఆర్‌ఐలు, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తేగడలో పరుగులు తీస్తున్న అభివృద్ధి పనులు

కలికిరి, జనవరి 11, ప్రభాతవార్త:



మండలంలోని పత్తేగడ పంచాయతీలో పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి చొరవతో అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయి. పత్తేగడ పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్ స్థానిక సర్పంచ్ రెడ్డమ్మ, తెదేపా నాయకులు ఎల్లయ్య, పలువురు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి సుమారు రూ.40లక్షలు నిధులను పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేశారు. దీంతో రూ.30లక్షల వ్యయంతో పత్తేగడ పంచాయతీలో సిమెంటు రోడ్డు పనులు చేపట్టి పనులు పూర్తి చేశారు. ఈ అభివృద్ధి పనులను పంచాయతీరాజ్ డీఈ మధుసూదన్, ఏఈ అబీద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈ పనులను ఎంపీడీవో భానుమూర్తిరావు పర్యవేక్షిస్తూ అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టేలా అధికారులకు ఆదేశాలిస్తుండడంతో పనులు నాణ్యతగా వేగవంతంగా పూర్తి కావడం జరిగింది.

## పశు పోషకులకు ప్రయోజన కరం గోకులంషెడ్లు

రామసముద్రం జనవరి11 ప్రభాతవార్త



మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష నారిగానిపల్లి గ్రామ పంచాయతీ, పూల కుంట్లపల్లి గ్రామంలో రైతు శ్రీనివాసులు గోకులం షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్ గౌడ్, రూపేష్ రెడ్డి, లోకనాథరాజు, మాల మహానాడు అధ్యక్షుడు కృష్ణప్ప, మోడల్ స్కూల్ చైర్మన్ బాలాజీ, నడుంపల్లి రమేష్, సుబ్రహ్మణ్యం రాజు, టేక్పల్లి రామ్మూర్తి, వెంకటరమణ, వడ్డెర సంఘం అధ్యక్షులు రెడ్డప్ప, కృష్ణప్ప, కల్లోల రమేష్, శ్రీనివాసులు, ఎంపీడీవో భాను ప్రసాద్, ఏపీవో గౌరీ శంకర్, ఏపిఎం సాంబశివ, విద్యుత్ ఏఈ మస్తాన్, జూనియర్ లైన్మెన్ చాంద్ బాషా, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వైయస్ అభిషేక్ రెడ్డిపార్థివ దేహానికి నివాళులర్పించిన టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి

పులివెందుల, జనవరి 11, ప్రభాతవార్త :



డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహానికి పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి, అతని సోదరులు భరత్‌రెడ్డి, జోగి రెడ్డి పలువురు టిడిపి నాయకులు నివాళి అర్పించారు. ఇటీవల అస్వస్థతకు గురైన అభిషేక్ రెడ్డి చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. అనంతరం బిటెక్ రవి మాట్లాడుతూ అభిషేక్ రెడ్డి మృతి చాలా బాధాకరమన్నారు.

## నేడు జనసేనలో చేరనున్న కౌన్సిలర్ ఎల్లాల మహమ్మద్ గౌస్ ?

ప్రొద్దుటూరు జనవరి 11 ప్రభాతవార్త



18 వ వార్డు కౌన్సిలర్ ఎల్లాల మహమ్మద్ గౌస్ నేడు జనసేనలో చేరుతున్నట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిచిన వై మహమ్మద్ గౌస్ కుటుంబ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు పుకార్లు షికారు చేశాయి కానీ మహమ్మద్ గౌస్ ఆదివారం జనసేన జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. ప్రొద్దుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జిగా నియమిస్తారు అన్న సమాచారం ఉంది.

## మరోసారి వైకాపా కన్వీనర్ గా చంద్రఓబుల్ రెడ్డి

వేంపల్లి, జనవరి 11, ప్రభాతవార్త :



వేంపల్లె మండల వైకాపా కన్వీనర్ గా మరోసారి కె.చంద్రఓబుల్ రెడ్డిని అధిష్టాన ప్రకటించింది. దీంతో వేంపల్లె మండలంతో పాటు పులివెందుల నియోజకవర్గం, వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వైకాపా నేతలు, కార్యకర్తలు, శ్రేణులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో దివంగత నేత డాక్టర్ వైఎస్ఆర్ వెంట నడుస్తూ.. ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారు. వైఎస్ఆర్ కుటుంబ సభ్యులకు అత్యంత సన్నిహితుడిగా, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ.. వైకాపా బలోపేతానికి ఎంతగానో ఆయన కృషి చేశారు. వైఎస్ఆర్ హయాంలో ఏపి ఎండిసి డైరెక్టర్, గత జగన్ ప్రభుత్వంలో ఏపిఐఐసి డైరెక్టర్ గా ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, ఆ కొమ్మలని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ నాయకత్వంపై ఉంటుందని భావించే వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. వైకాపా అధిష్టానం మరోసారి ఆయనకు అవకాశం కల్పిస్తూ మండల కన్వీనర్ గా పదవి బాధ్యతలు అప్పగించింది. దీంతో ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ.. ఎల్లవేళలా పార్టీకి శిరస్సు వహించి పనిచేస్తానని, పార్టీ అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తామని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

## వైయస్సార్సీపి మండల అధ్యక్షునిగా దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి

ఖాజీపేట, జనవరి 11, ప్రభాతవార్త:



వైయస్సార్సీపీ ఖాజీపేట మండల అధ్యక్షునిగా దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డిని నియమించినట్లు పార్టీ అధిష్టానం ప్రకటనలో తెలిపింది. దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి ఖాజీపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఎన్నిక కావడం ఇది మూడవసారి. ఈ సంధర్భంగా దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ తన పట్ల నమ్మకంతో మూడోసారి ఈ పదవిని అప్పగించిందని పార్టీ ఆదేశాను సారం పార్టీ అప్పగించిన పదవిని బాధ్యతగా భావిస్తూ ఖాజీపేట మండలంలో పార్టీ శ్రేణులను అందరిని సమన్వయనరుచుకుంటూ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అలాగే తనపై నమ్మకంతో వైయస్సార్సీపి మండల అధ్యక్షునిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు సురేష్ బాబులకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేకించి మండల అధ్యక్షునిగా నియమించుటకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

దువ్వూరు, జనవరి 11, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో ఇటివల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న మల్లేష్ అనే రైతు కుటుంబానికి మండలంలోని పలువురు ఆర్థిక సహాయం అందజేశారు. అప్పుల బాధతో మల్లేష్ ఆత్మహత్య చేసుకోగా భార్య నలుగురు ఆడపిల్లలు ఉన్నట్లు గుర్తించి వారికి దువ్వూరుకు చెందిన వెంకట సుబ్బయ్య, అబ్దుల్ హాఫీజ్‌లు 37వేల నగదును, బియ్యం, దుస్తులను మల్లేష్ భార్య సుమలతకు అందజేశారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నిందితుడు అరెస్ట్



దువ్వూరు, జనవరి 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఇడమడక గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఇసుక ట్రాక్టర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న నిందితున్ని అరెస్ట్ చేసి మైదుకూరు కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం గొడిగనూరుకు చెందిన ఇండ్ల కుమార్ రాజా ఒక ఛానల్ విలేకరి అని చెప్పుకుంటూ హైవే రోడ్డుపై ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లను బెదిరించి ట్రాక్టర్‌కు 5వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఇవ్వకపోతే ట్రాక్టర్లకు కేసులు పెట్టిస్తానని బెదిరించి అలాగే పిడిబాకుతో బెదిరించినట్లు ట్రాక్టర్ డ్రైవర్ ఫిర్యాదు చేశాడు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు కుమార్ రాజాను శనివారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు.

## పది, ఇంటర్ 2025 వార్షిక పరీక్షల నిర్వహణ ఏప్రిల్ నిర్వహించాలి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 11 ప్రభాతవార్త:



సార్వత్రిక విద్యాపీఠము ఇచ్చినటువంటి పీపీసీ క్లాసులు షెడ్యూల్ ప్రకారం మార్చి 14 వరకు ఉన్నదని పిపిసి తరగతులు పూర్తిగా తమ షెడ్యూల్ ప్రకారం నిర్వహించి అధ్యాపకులను సంసిద్ధులను చేయుటకు కనీసం పది రోజులు సమయం కావలసి యున్నదని 10 తరగతి ఇంటర్ పిసిపి క్లాసులో నిర్వహణ కొరకు ఏప్రిల్ మొదటి వారం వరకు అవుతుందని ఇప్పటికీ వారికి అందించేటువంటి స్టడీ మెటీరియల్స్ గాని టెక్స్ట్ బుక్స్ గాని అందించబడలేదని మా స్టడీ సెంటర్కు వారి వద్ద ఉన్న ఒకటి రెండు పుస్తకాలు మరియు ఇంటర్నెట్లో డౌన్లోడ్ చేసుకొని బోధన సాగిస్తున్న సార్వత్రిక విద్యాపీఠం బోర్డు సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు అయితే పరీక్షలు ఇద్దరికీ ఒకేసారి నిర్వహించాలని రాంగోపాల్ రెడ్డి ని ఏపీ కోఆర్డినేటర్లు కోరారు..ఈ విధంగా చేసిన ఎడల రెగ్యులర్ విద్యార్థులు, సార్వత్రిక విద్యార్థులకు చాలా తేడా ఉండడం వలన విద్యార్థులు అందరూ నష్టపోవాల్సి వస్తుందని సార్వత్రిక విద్యాపీఠం బోర్డు వారు చాలా సమస్యలకు గురికావలసి వస్తుంది కనుక పై కారణాల దృష్ట్యా ప్రభుత్వం (అపోస్) అధ్యాపకుల పట్ల సానుభూతి చూపించి ప్రశాంతమైన వాతావరణంలో 2025 సంవత్సరం ఏప్రిల్ నెల మొదటి వారంలో నిర్వహించాలని అసలే బడి మానేసిన వారిని ప్రోత్సహించి (అపోస్) ద్వారా చదువుకునేట్లు చేసాము కావున తమరు అధ్యాపకుల పట్ల ఉదాశీనతతో వ్యవహరించి ఏప్రిల్ మొదటి వారంలో (అపోస్ ) పరీక్షలు జరిగే విధంగా చూడాలని కోఆర్డినేటర్లు ఇండియా లక్ష్మి రెడ్డి, శ్రీనివాసల రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రంగస్వామిరెడ్డి, కెపి ఓబుల్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడిగా శ్రీకాంత్ రెడ్డి మరో సారి ఎన్నిక

పులివెందుల, జనవరి 11, ప్రభాతవార్త :



మండలంలోని సింహాద్రిపురం మండలం వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడిగా దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరో సారి నియమించారు. నా మీద నమ్మకం వుంచి రెండవ సారి అధ్యక్షుడు గా నియమించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, సహకరించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి, తనను బలపరిచిన మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోనీ అందరి నాయకులను కలుపు కుంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

## పశువుల రక్షణకు గోకులం షెడ్లు ప్రారంభం

వేంపల్లి, జనవరి 11, ప్రభాతవార్త :

పశువుల రక్షణకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకులం షెడ్లను వేంపల్లె టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. శనివారం మండలంలోని అలిరెడ్డిపల్లి, కుమ్మరాంపల్లి, కుప్పాలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన గోకులం షెడ్లను టిడిపి నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 26 మంది రైతులు గోకులం షెడ్లను దరఖాస్తు చేసుకోగా.. అందులో 15 గోకులం షెడ్లు పూర్తిగా నిర్మితమైనట్లు, మిగిలినవి వివిధ దశల నిర్మాణంలో ఉన్నట్లు పశుసంవర్థశాఖ ఏడి డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు. అలాగే రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు రక్షణగా షెడ్లు నిర్మించుకునేందుకు రైతులకు 90 శాతం రాయితీతో కూడిన గోకులం షెడ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, మాజి ఫైనాన్స్ డైరెక్టర్ షబ్బీర్, ఉపాధ్యక్షుడు వీరభద్ర, నేతలు మహమ్మద్, బాలకృష్ణారెడ్డి, తెలంగాణ వలి, వేమాకుమార్, డక్కారమేష్, మడక శ్రీను, భాస్కర్, ప్రసాద్, చందు, జనసేన నేత రవి పశుసంవర్థక సహాయకులు మణిశంకర్ రెడ్డి, వనజ పాల్గొన్నారు.



## వైకాపా లింగాల మండల కన్వీనర్ గా అంబకపల్లె బాబు రెడ్డి నియామకం

పులివెందుల, జనవరి 11, ప్రభాతవార్త :



నియోజక వర్గంలోని లింగాల వైకాపా కన్వీనర్ గా మండలం లోని అంబకపల్లె గ్రామానికి చెందిన వెంగల్ రెడ్డి (బాబు రెడ్డి)ని పార్టీ అధిష్ఠానం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాబు రెడ్డి మాట్లాడుతూ కన్వీనర్ గా నియమించిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, నియామకానికి సహకరించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో అందరినీ కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## నామినేటేడ్ పదవులలో జనసేన పార్టీకి స్థానం కల్పించాలి

### జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్



వేంపల్లి, జనవరి 11, ప్రభాతవార్త :

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు జనసేన పార్టీ కార్యకర్తలకు ప్రతి నామినేటెడ్ పదవులలో 40 స్థానం కల్పించాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి రవిశంకర్ కోరారు.. ఈ మేరకు ఆయన టిడిపి వేంపల్లి మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ కార్యకర్తలు కూటమి విజయం కోసం పట్టుదలగా కృషి చేశారని, జనసేన పార్టీ కార్యకర్తలకు, వీర మహిళలకు అండగా నిలబడాలని కోరారు. పదవులే కాకుండా రాబోవు స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ లల్లో కూడా 40 సీట్లు కేటాయించాలని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి ని రవిశంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు వేంపల్లి టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర వేమకుమార్, భాస్కర్ రెడ్డి, నాగ మల్లిఖార్జున, మహబూబ్ బాషా, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



**'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా**

**కాఫీ పరిమళం.. ఆ ఘుమఘుమల గురించి తెలిసిందే! ఇంకా కొత్తగా ఏం తెలుసుకుంటాం అంటారా? కాఫీ అనే సబ్జెక్ట్ సముద్రమంత! దాని గురించి ఎంత తెలుసుకున్నా తక్కువే అంటారు 'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా రాణిస్తున్న శ్రీరాజాకలిదిండి చాందిని. ఆ కాఫీ గూర్చి తెలుసుకుందాం..**

నా స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లాలోని మొగల్లూరు. నాన్న చంద్రశేఖర్‌రాజు, వ్యవసాయం చేసేవారు. వ్యాపారవేత్త కూడా. అమ్మ లత గృహిణి. చిన్నప్పట్నుంచీ ఏదైనా కొత్తగా ప్రయత్నించు అనేవారు అమ్మానాన్నలు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో ఇంజినీరింగ్ చేశాక పుణెలో రెండేళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశా. పెళ్లైన తర్వాత ఎంబిఎ చేయడం కోసం యుకె వెళ్లాను. యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్ నుంచి న్యూవెంచర్ క్రియేషన్‌లో ఎంబిఎ చేశా. కొన్ని క్లాసులు సుదీర్ఘంగా సాగేవి. అలాంటప్పుడు బోర్ కొట్టకుండా మా కాలేజీ ముందుండే ఓ కేఫేకి వెళ్లేదాన్ని. అక్కడ కాఫీ రుచి చాలా ప్రత్యేకంగా ఉండేది. ఆరాతీస్తే అవి స్పెషాలిటీ కాఫీలన్నారు. అంతవరకూ నేను తాగిన ఆర్టిఫిసియల్ ఫ్లేవర్డ్ రుచులకూ, వీటికీ చాలా తేడా ఉంది. ఇవి ఎందుకింత ప్రత్యేకం అని రిసెర్చ్ మొదలుపెట్టా. ది బెస్ట్ కాఫీని నిర్ణయించడంలో 100 పాయింట్లు ఉన్నాయనుకుంటే.. ఈ స్పెషాలిటీ వాటికి 80 కంటే ఎక్కువ పాయింట్లు ఇస్తారు క్యూగ్రేడర్లు. కాఫీ పరిమళం, రుచిని నిర్ణయించే నిపుణులచే క్యూగ్రేడర్లు అంటారు. వైన్, టి రుచులని నిర్ణయించేందుకు సమోలియర్స్ అని ఎలా ఉంటారో, అలా ఈ కాఫీ రుచి కోసం క్యూ గ్రేడర్స్ ఉంటారు. ఇందుకు ప్రత్యేకంగా లైసెన్స్ కూడా ఉంటుంది. ఈ స్పెషాలిటీ వాటిల్లో ఎక్కడా కృత్రిమ రుచులు, చికోరి వంటి వాటిని కలపరు. కాఫీ గింజల ఎంపిక, వివిధ ప్రక్రియల్లో రోస్ట్ చేయడంలోనే ఆ రుచంతా దాగి ఉంటుంది. ముఖ్యంగా ఎత్తైన ప్రదేశాల్లో పండించిన గింజలని మాత్రమే ఇందుకు వాడతారు. మనదేశంలో చిక్‌మగళూరు, కూర్గ్, తమిళనాడు వంటి ప్రాంతాల్లో పండించిన అరాబికా గింజలని ఇందుకు ఎంచుకుంటారు. బ్రెజిల్, ఇటలీ, లండన్ వంటిచోట్ల తిరిగి నిపుణులని కలిసి ఈ కాఫీల తయారీలో మెలకువలు నేర్చుకున్నా. కొవిడ్ సమయంలో ఇండియాలోనే ఉన్నా. అప్పుడేం చేయాలో తోచేది కాదు. ఆ సమయంలో ఒక కేజీ సామర్థ్యం ఉండేరోస్టింగ్ మెషీన్ కొనుక్కొని సొంతంగా ప్రయోగాలు చేశా. కొంతమంది ఎస్టేట్ యజమానులని కలిసి వాళ్ల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తరవాత.. చుట్టుపక్కల కెఫేలకు వాళ్లు కోరిన రుచుల్లో కాఫీ పొడిని సరఫరా చేయడం మొదలుపెట్టాను. సాధారణంగా నాలా ఇండిపెండెంట్ రోస్టర్‌లు చాలా తక్కువగా ఉంటారు. పెద్ద పెద్ద రెస్టరంట్లూ, సంస్థల్లో అక్కడే మెషీన్లు పెట్టీ రోస్ట్ చేస్తూ ఉంటారు. నాకు మాత్రం సొంతంగా పెట్టుకుని రాణించాలనిపించింది. అలా 'ఫస్ట్ క్రాక్ స్పెషాలిటీ రోస్టర్స్' సంస్థను స్థాపించా. కాస్త అనుభవం వచ్చాక.. ఇటలీలోని ఫ్లోరెన్స్‌కి వెళ్లి అక్కడి కాఫీ కోర్సులు నేర్పించే ఎస్ప్రెసో అకాడమీ నుంచి ప్రొఫెషనల్ రోస్టర్‌గా సర్టిఫికెట్ అందుకున్నా. ఆ సమయంలో మా పాప చిన్నది. తనని మా అమ్మ దగ్గర వదిలి ఈ పరీక్షలకు హాజరయ్యా. ఆ తరవాత కాఫీ గింజల ఎంపిక కోసం ఎవరిపై ఆధారపడకుండా సొంతంగా గ్రేడింగ్ చేసుకొనేందుకు వీలుగా క్యూ గ్రేడర్‌గా మారాలనుకున్నా. ఇందుకూ శిక్షణ తీసుకున్నా. పరిమళం, రుచి, ఆకారం ఆధారంగా కాఫీ గింజలని ఎంచుకోవడం నేర్పిస్తారు. ఇక కాఫీ రుచి నిర్ణయించడానికి కప్పింగ్ చేయడం అంటారు. ప్రపంచ వ్యాప్తంగా దొరికే కాఫీ పొడులని సబ్‌స్క్రైబ్ చేసుకుని వాటి రుచి చూసేదాన్ని. ఆ సమయంలో గీషా వంటి ఎన్నో ఖరీదైన కాఫీల గురించి తెలిసింది. కాఫీల్లో వాడే నాణ్యమైన గింజల కోసం దేశమంతా తిరిగాను. ఇప్పుడు కాఫీల గురించి తెలిసింది. కాఫీల్లో వాడే నాణ్యమైన గింజల కోసం దేశమంతా తిరిగాను. ఇప్పుడు చిక్‌మగళూరు రైతులతో కలిసి ఈ గింజల్ని సేకరిస్తున్నా. దేశవ్యాప్తంగా 60 మంది క్యూ గ్రేడర్స్ ఉంటే అందులో నేనొక్కదాన్ని. ప్రస్తుతం ఐదుకేజీల ప్రొబాట్ రోస్టర్‌తో.. ఎస్ప్రెసో, సింగిల్ ఎస్టేట్ పోరోవర్స్, కోల్డ్ బ్రూ బ్లెండ్స్‌కాఫీలకు అవసరం అయిన కాఫీ పొడులని కెఫేలు, రెస్టరంట్లకు అందిస్తున్నా. స్పెషాలిటీ కాఫీ రంగంలో మాదైన ముద్ర ఉంది. త్వరలో ఈకామర్స్‌లోకి వచ్చి రిటైలర్స్‌కీ చేరువ్వాలనేది నా లక్ష్యం.

## పాస్‌పోర్టు పోయినది

అల్లం లక్ష్మీ నరసింహ సాయి సుజిత్ తండ్రి పుల్లయ్య, ఇం10/20 సార్వకట్ట వీధి, ప్రొద్దుటూరు టౌన్ మరియు ( మం) వైఎస్ఆర్ జిల్లా.ఏ.పీ. నా ఒరిజినల్ పాస్పోర్ట్ పోయినది నెం:V0506128 ప్రయత్నించిన ఎక్కడ కనిపించ లేదు దొరికిన వారు పై అడ్రస్‌కు తెలియజేయగలరు.

# పాడి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం

**రామాపురం ; జనవరి 11 , ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతుల కోసం కూటమి ప్రభుత్వం గోకులం షెడ్ల ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శుక్రవారం మండలం కల్పనాయుని చెరువు పంచాయతీలోని మూలపల్లి. గ్రామంలో రైతుల గోకులం షెడ్లను ప్రారంభిం చారు. అనంతరం టిడిపి నాయకుడు రేఖ ఆంజనేయులు ఆయనకు తేనేటి విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకులం షెడ్ నిర్మాణం త్వరగా పూర్తిచేసి నందుకు రైతులను అభినందించారు. ప్రతి పాడి రైతుకు షెడ్డు నిర్మాణంతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియ జేశారు. గో కులాలు షెడ్ల మంజూరుకు కృషి చేసిన మంత్రి మండిపల్లి రాంప్ర సాద్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. రాయచోటి నియోజకవర్గం లో అభివృద్ధి పనులలో భాగంగా,సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలవలు త్రాగునీటి సమస్య ప్రతి గ్రామంలో కల్పించి ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చేపడుతా మన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజల సమ స్యలు తెలుసుకొని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అనం తరం గువ్వల చెరువు లో మండల మైనార్టీ టిడిపి నాయకుడు అజాం తండ్రి



జమురుత్ ప్రమాదంలో కిందపడి చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతనును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జా షువా టిడిపి చంద్రమోళి రేఖం ఆంజనేయులు బ్రదర్స్. చెన్న కృష్ణారెడ్డి. రెడ్డి కుమార్. గండికోట భాస్కర్ రెడ్డి.తిమ్మారెడ్డి. అజాం.చిట్టి రామసుబ్బయ్య. లో కేష్. సుధాకర్ ధనుంజయ. అన్నయ్య మల్లికార్జున. నాగరాజు.నాయకులు ఉ పాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓపి సమయాన్ని పాటించాలి

**ప్రొద్దుటూరు జనవరి 11 ప్రభాతవార్త**



ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఓపి విభాగానికి ప్రభుత్వం నిర్దే శించిన సమయాన్ని పాటించా లని మాల మహానాడు రాష్ట్ర అ ధ్యక్షులు బండ్ల జయరాజు వి జ్ఞప్తి చేశారు. శనివారం ప్రొద్దు టూరు జిల్లా ఆసుపత్రి సూపరిం టెండెంట్ ఆనందబాబును కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ప్రతిరోజు జిల్లా ఆసుపత్రికి ప్రొద్దుటూరు నియోజకవర్గంతో పాటు మైదుకూరు జమ్మలమ డుగు కమలాపురం నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల నుండి మరియు నం ద్యాల జిల్లా చాగలమర్రి పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె ల నుండి ఎంతోమంది నిరుపేద వర్గాల ప్రజలు అనారోగ్యాలు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. కానీ ప్రభుత్వ ఆ సుపత్రిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఓపి విభాగానికి సంబంధించి ఉద యం 9 గంటల నుండి 1:00 వరకు సేవలు అందించాల్సి ఉండగా ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకే ఓపి నిలిపివేస్తున్నారని విజ్ఞప్తి చేశారు అందువల్ల దూర ప్రాంతాల నుండి వచ్చి వైద్యము అందక ఎంతోమంది ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని దీనివల్ల ప్రభుత్వ సంకల్పం అవుతున్నదని తెలిపా రు ప్రజల అవసరాలను తీర్చుటకు నిబంధనల ప్రకారం ఓపి విభాగం మధ్యా హ్నం ఒంటిగంట వరకు ఉండేలా చర్యలు తీసుకొని రోగులకు వైద్యము అం దించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్య క్షులు కే చంద్రశేఖర్ మండల అధ్యక్షులు ఎం పుల్లయ్య పట్టణ ఉపాధ్యక్షులు పి మనేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ వైసీపీ అధ్యక్షులుగా వంశీధరరెడ్డి

**ప్రొద్దుటూరు జనవరి 11 ప్రభాతవార్త**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర రెడ్డిని నియమించారు. గత మున్సిపల్ ఎన్నికలలో ప్రొ ద్దుటూరు పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ఎన్నికై నాటి నుండి పార్టీ అభివృద్ధికి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి కృషి చేశారనడం సందేహం లేదు. స్థానిక మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ ఆయన నమ్మకాన్ని చూరగొన్న కార్యకర్తగా పేరుంది. నాయకులకు ఎంతో కృతజ్ఞతగా మెలిగి ఎప్పటికప్పుడు పత్రిక సమావేశాలలో ప్రత్యర్థి పార్టీలపై విరుచుకు పడ టం ఆయన నైజం. ఇది గుర్తించిన రాష్ట్ర, జిల్లా పార్టీ శాఖ స్థానిక మాజీ ఎ మ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా నియమించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పట్టణ అధ్యక్షులుగా నియామకానికి ఆశీస్సులు అం దించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కడప ఎంపీ అవినాష్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి జిల్లా అధ్యక్షులు రవీంద్రనా థ్ రెడ్డికి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డికి ఆయన ప్ర త్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బ లోపేతం కోసం ఆహార దీక్షలు కృషిచేసి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తిరిగి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడమే తన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిసార్ అహ్మద్, తిప్పారెడ్డిలను కలిసిన సిహెచ్ రామచంద్రారెడ్డి

**రామసముద్రం, జనవరి11 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమి తులైన మదనపల్లి నియో జకవర్గం, రామసముద్రం మండల జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి శనివారం మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ ను, మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డిని వారి స్వగృహాలలో కలసి పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ పదవి బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి, మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఎంపీ మిథున్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి,డాక్టర్ ప్రకాష్,మండల కో ఆప్షన్ సభ్యులు షంషీర్ అలీ, ఉప సర్పంచ్ దొరబాబు, శీనా, రెడ్డివీరే గౌడు, హరి నాయుడు,మినికి సుబ్బారెడ్డి,మైనార్టీ యువ నాయకులు సర్దార్ భాష, చాకల సుబ్రహ్మణ్యం, కొ మ్ము నారాయణస్వామి, కృష్ణప్ప, శివ, జీకే చంద్ర, చంద్రశేఖర్, ఎల్ఐసి శ్రీని వాసులు, సుభాష్, ఈశ్వర్ రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్ర కర్ణాటక రోడ్లతో అభివృద్ధికి బాటలు

**మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త.**

ఆంధ్ర మదనపల్లె మారుమూల గ్రామాల నుంచి కర్ణాటక రోడ్లతో అభివృద్ధికి బాటలు వేయవచ్చునని ఎమ్మెల్యే షాజహాన్ భాష శనివారం అన్నారు. ఆంధ్ర కర్ణాటక ప్రజల కోసం ఏర్పాటు చేసిన రోడ్లు పనులు రాయల్పాడు వద్ద ప్రారం భమైంది. ముఖ్యఅతిథిగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, శ్రీనివాస పురం ఎమ్మెల్యే శివారెడ్డి, కోలార్ ఎంపీ మల్లేష్ లు ఈ పనులు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

**తంబళ్లపల్లె జనవరి 11 ప్రభాతవార్త ః**



వడ్డెరల ముద్దుబిడ్డ, తొలితరం స్వతంత్ర స మర యోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 218వ జయంతి వేడు కలు తంబళ్లపల్లె మం డల కేంద్రం సమీపం లోని ఏటిగడ్డ పల్లెలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. తొ లుత ఓబన్న చిత్ర పటానికి పూజలు చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దేరు ప్రాజెక్టు ఆయకట్టు చైర్మన్ కొటాల శివకుమార్, లక్ష్మి పతి, సంఘం మహిళా అధ్యక్షురాలు రామలక్ష్మి, మండల నాయకులు రమేష్ బాబు, జనసేన పార్టీ కార్యదర్శి హరివేంద్ర, రేపన మల్లికార్జున, శివకేశవులు, జనార్ధన, బుజ్జన్న, శ్రీనివాసులు, వెంకటరమణ, నాగరాజు, సుబ్బరాజు, సో మశేఖర్, రామ్మూర్తి, మారప్ప, రెడ్డెప్ప, నాగులప్ప, వెంకటస్వామి, రామ చంద్ర, రాధాకృష్ణ, బాలు, సదా, సాంబ, శివ,మహిళలు నాగమ్మ, మాసమ్మ, యశోద, చిన్నక్క, మంజుల, నాగవేణి, నాగలక్ష్మి, సంజీవ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఓడిపోవడానికి కోవర్టులే కారణం

**తంబళ్లపల్లె జనవరి 11 ప్రభాతవార్త ః**



నియోజకవర్గంలో టిడిపి ఓడిపోవడానికి కోవర్టులే ప్రధాన కారణమని వారు నాడు అధికారంలో ఉండి వర్కులకు టెన్ పర్సెంట్ లంచాలు చివరకు విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగాల పేరిట లక్షలు స్వాహా చేసిన వారే నేడు శ్రీరంగనీతులు చెప్పడం హాస్యాస్పదమని రాష్ట్ర టిడిపి బీసీ ఉపాధ్యక్షుడు తులసీధర్ నాయుడు తీవ్ర విమర్శలు చేశారు. శని వారం ఆయన ఓ పత్రికలో వచ్చిన వార్తను ఖండిస్తూ సొంత నిధులతో ప్రజా సేవ చేస్తూ టిడిపి టికెట్ పొందిన జయచంద్రారెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గం లో వైకాపా దొంగ ఓట్లు, దౌర్జన్యాలు, టిడిపి కోవర్టులుతో ఓడిపోయాడని అ యినా ప్రజల్లో నైతిక విజయం టిడిపిదేనని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదే శం పార్టీ ఇంచార్జ్ జయచంద్ర రెడ్డి ఎక్కడైనా నామినేటెడ్ పదవులకు లంచాల రూపంలో డబ్బు తీసుకున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసానికైనా సిద్ధమని సవాల్ విసిరారు. ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి జిల్లా మంత్రి రాంప్ర సాద్ రెడ్డితో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకె ళ్లి పరిష్కరిస్తున్న నాయకులపై లేనిపోని విమర్శలు చేయడం సమంజసం కాద ని సూచించారు. నిరంతర కృషి చేస్తున్న జయచంద్ర రెడ్డిపై విమర్శలు చేస్తే సహించేది లేదని ఘాటుగా హెచ్చరించారు.

## ఒక దిన జోనల్ స్త్రీల రిట్రీట్

**రైల్వే కోడూరు జనవరి 11 ప్రభాత వార్త**



నెల్లూరు సెంటర్లో లిడియా స్థానిక స్త్రీల సమాజం కార్యక్ర మంలో రైల్వే కోడూరుకు చెం దిన ఎస్ ఏ ఎల్ సి లూథరన్ చర్చి స్త్రీల సమాజం వారు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక స్త్రీల సమాజం కార్యక్రమాన్ని సెయింట్ థామస్ లూథరన్ చర్చిలో ఒక దిన జోనల్ స్త్రీల సమాజం కార్యక్రమానికి రైల్వే కోడూరు కు చెందిన మహిళలు దాదాపు 30 మంది పాల్గొన్నట్లు రెవ కె స్టాన్లీ తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా, తిరుపతి జిల్లా, నె ల్లూరు జిల్లాలో చెందిన క్రైస్తవ మహిళలు పాల్గొని దైవ వాక్యాన్ని వింటూ దైవ కార్యక్రమాల పట్ల స్త్రీలు ఆసక్తి కలిగి ఉండేలా కార్యక్రమంలో తెలియజేసినట్లు స్టాన్లీ తెలిపారు. క్రైస్తవ మతానికి చెందిన మహిళలు గత కొన్ని సంవత్స రాలుగా ఒక దిన జోనల్ రిట్రీట్ జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో రైల్వే కోడూరు ప్రాంతానికి చెందిన శాంతమ్మ థామస్,రచన, మేరీ గ్లోరియా, రాణి సంయుక్త, పాలెం మేరీ, పద్మావతమ్మతో పాటు కోడూరు ప్రాంతానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

## గోశాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**రైల్వే కోడూరు జనవరి 11 ప్రభాత వార్త:**



మండలంలోని రెడ్డివారి పల్లెలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గ్రామం లోకి ప్రవేశించగానే పూర్తి స్థా యిలో టిడిపి, జనసేన శ్రేణు లు మేళ తాళాలతో డప్పు వైద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా నిర్మించిన మినీ గోశాలను వీరు ఇరువురు ప్రారంభించారు.ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా పశువుల కొరకు గోశాలను నిర్మించడం ఎంతో శుభ దాయకమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పశువుల షెడ్లను నిర్మించి పశువు లను కాపాడే బాధ్యతగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివి ధ శాఖల అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లా రాజన్న ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు, జనవరి 11, ప్రభాతవార్త**



పట్టణంలో గత మూడేళ్లుగా టిడిపి బీసీ నాయకులు శ్రీకృ ష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం ప్రతినెల పౌర్ణమి రో జున అన్నదాన కార్యక్రమం ని ర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాలు వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కా ర్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ప్రొద్దుటూరు వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పేదలు పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరం తరాయంగా ప్రతి శనివారం పేదలకు అన్నదాన చేయడం అందులో 1000 మంది పాల్గొనడం సంతృప్తిని కలిగిస్తుంది అన్నారు. ముఖ్యమైన సమయాల్లో కూడా ఆలయాలు, పెళ్లిళ్ల తదితరచోట్ల భోజన ఏర్పాట్లను చేస్తున్నామని ఆయ న పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించ డానికి తన శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస్ యాదవ్ సీతంపల్లి రమణ నల్లం రవిశంకర్ బంగి శివ యేసునాథరెడ్డి బోడెం ప్రసాద్ నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు జయచంద్ర యాదవ్ చింతల రాఘవేంద్ర యాదవ్ పూల బాషా తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**అట్లూరు జనవరి 11 ప్రభాత వార్త :**

పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డి స్పష్టం చేశారు. అ ట్లూరు గ్రామంలో రైతు బోవిల్ల. శివరా రామిరెడ్డి నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును రితీష్ రెడ్డి, ఎంపీపీ రమాదేవి, ఎంపీడీవో భాస్కర్ బాబు, సర్పంచ్ ఎల్లమ్మ, మల్లికార్జునరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, అరవ శ్రీనివాసులురెడ్డి, తెలుగు యు వత అధ్యక్షులు జై కృష్ణారెడ్డి, బోవిల్ల విష్ణువర్ధన్ రెడ్డిలతో కలిసి శనివారం ప్రా రంభించారు. ఈ సందర్భంగా రితీష్‌రెడ్డి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్ర మం క్రింద రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ నిధులతో రోడ్లు, కాలువలు, పశువు ల షెడ్ల నిర్మాణ పనులను చేపట్టారన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యా పారవేత్త తయారు కావాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రితీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జై చంద్ర, ఈసీ సుధాకర్ ,బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవ, ఎంపీపీ ఇంచార్జ్ రెడ్డ య్య, డీలర్ గంగిరెడ్డి, నర్సారెడ్డి, చిలిపి కృష్ణారెడ్డి, మస్తాన్ యాదవ్, పర మేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, పొత్త పి.పెంచలయ్య, పొత్తపి నరసింహ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడిపందెలు నిర్వహిస్తే కఠినచర్యలు

**డిఎస్పి కొండయ్యానాయుడు**



**మదనపల్లెక్రైం, జనవరి 11 ప్రభాతవార్త :**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా కోడిపందెలు ని ర్వహిస్తే కఠినచర్యలు తప్పవని మదనపల్లె డిఎస్పి కొండయ్యానాయుడు హెచ్చరించారు. శనివారం డిఎస్ పి విలేకర్లతో మాట్లాడుతూ కోడి పందెములు నిర్వ హించిన, నిర్వాహకులకు సహకరించిన వారిపై కేసు లు నమోదు చేస్తామన్నారు. దీంతో పాటు పేకాట, జల్లికట్టులు కూడా నిర్వ హించరాదన్నారు. ప్రతి గ్రామంలో తమ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశామ న్నారు. కోడిపందెలు, పేకాటలు ఆడుతున్నట్లు తెలిస్తే గ్రామస్థులు తమకు స మాచారం ఇవ్వాలన్నారు. గ్రామసరిహద్దులు, పట్టణ సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కూ డా కేసులు నమోదు చేస్తామన్నారు. సెలవుల్లో ఊళ్లకు వెళ్లేవారు పోలీస్‌లకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. దొంగతనాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు తమకు సహక రిస్తే నేరాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఫోక్సోకేసులో నిందితుడు అరెస్ట్

**మదనపల్లెక్రైం, జనవరి 11 ప్రభాతవార్త :**

కన్నబిడ్డలపై లైంగికదాడికి పాల్పడిన తండ్రిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తర లించినట్లు మదనపల్లె డిఎస్పి కొండయ్యానాయుడు తెలిపారు. నిమ్మనపల్లి మండలంకు చెందిన బోయకొండ (28) కన్నబిడ్డలపై లైంగిక దాడులకు పాల్ప డుతున్నట్లు ఈనెల 6వ తేది ఆయన కుటుంబసభ్యులు నిమ్మనపల్లి పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేసి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శనివారం రిమాం డ్‌కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు.

## గోకులం షెడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సాయం



**వాల్మీకిపురం, జనవరి 11 ప్రభాతవార్త ః**

మూరేవాండ్లపల్లెలో గోకులంషెడ్ల నిర్మాణంతో పాడి రైతులకు ఎంతో ఉప యోగకరమని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి అన్నారు. శని వారం మండలంలోని మూరేవాండ్లపల్లెలో గోకులం షెడ్డును ఎంపీడీవో మనో హర్ రాజు కలిసి ప్రారంభించారు. అనంతరం మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ గోకులం షెడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ. 2,30,000 ఆర్థిక సహాయం రైతుకు ఇస్తోందని, ఇందులో రూ.2,07,000 రాయితీ రైతులకు ఉంటుంద న్నారు. వాల్మీకిపురం మండలంలో 30 షెడ్లు మంజూరయ్యాయని, వీటిలో ఇప్పటి వరకు 4 యూనిట్లు పూర్తి అయ్యాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సురేశ్రెడ్డి, ఈవోఆర్డి సుధాకర్రెడ్డి, తెదేపా నాయకులు గ్రామ స్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు స్కూల్‌కు బియ్యం, పండ్లు పంపిణీ

**మదనపల్లి జనవరి 11 ప్రభాత వార్త**



వెలుగు బదిరుల పాఠశాలకు ఏవి సుబ్బారెడ్డి వారి సతీమణి మాధవిచే కీర్తిశేషులు గంగిరెడ్డి జ్ఞాపకార్థం బియ్యము పండ్లు శ నివారం పంపిణీ చేశారు. వెలు గు ప్రత్యేక పాఠశాలకు మరియు వృద్ధాశ్రమానికి విచ్చేసి వెలుగు చిన్నారులను మరియు వృద్ధుల ను ప్రేమతో పలకరించి, ఇంత మందికి సేవలను అందజేస్తున్న యం. ఉదయ్ మోహన్ రెడ్డి సేవ అమోఘమైనది అని తెలియజేశారు. అనంతరం మాధవి తండ్రి గంగిరెడ్డి జ్ఞాపకార్థం బియ్యం, పండ్లు వెలుగు సెక్రటరీ యం. ఉద య్ మోహన్ రెడ్డి మరియు భాగ్యలక్ష్మి కి అందజేయడం జరిగింది. ఈ సం దర్భంగా వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో సేవ దృక్పథంతో గంగిరెడ్డి జ్ఞాపకార్థం సందర్భంగా బియ్యం, పండ్లు అందజేసిన సుబ్బారెడ్డి, మాధవికు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బా రెడ్డి, వారి సతీమణి మాధవి, వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి, సోషల్ వర్కర్ గీత, వార్డెన్ స్వీటీ, వృద్ధులు పాల్గొన్నారు.

## జూదాల పట్ల ఆసక్తి చూపితే కఠిన చర్యలు

**రైల్వే కోడూరు జనవరి 11 ప్రభాత వార్త**



మండల ప్రాంతంలో ఎక్కడైనా కోడిపందాలు పేకాట స మాచారం తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని రైల్వే కోడూరు ఎస్సై నవీన్ బాబు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేష న్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, డిఎస్పి, సిఐల ఆదేశాల మేరకు ప్రాంతాలలో తనిఖీలు ప్రారంభించామని ఆయన తెలి పారు. ఏదైనా సమాచారం తెలిస్తే ప్రజలు కూడా పోలీసులకు సమాచారం ఇ వ్వాలన్నారు. ముఖ్యంగా కఠినంగా వ్యవహరిస్తామని ఎవరైనా అసాంఘిక కా ర్యక్రమాల పట్ల దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## గోడకూలి ఇటాచి డ్రైవర్ దుర్మరణం

**మదనపల్లెక్రైం, జనవరి 11 ప్రభాతవార్త :**



మదనపల్లె మండలం సీ టీఎం స్పిన్నింగ్ మిల్లులో పా త భవనాలను తొలగిస్తుం డగా, ప్రమాదవశాత్తు భవ నం గోడ హిటాచీ వాహనం మీద పడి డ్రైవర్ దుర్మరణం చెందిన సంఘటన శనివారం జరిగింది. గోడ ఒక్కసారిగా వాహనం మీద పడటంతో డ్రైవర్ శరీరం వాహనంలో ఇరుక్కుపోయి ప్రాణాలు కోల్పోయాడు. వైఎస్సార్ కడపజిల్లా వల్లూరు మండలం కుమారునిపల్లెకు చెందిన నారాయణరెడ్డి, జ యమ్మ దంపతుల కుమారుడు సిద్ధవటం రమేష్‌రెడ్డి (44) హిటాచి డ్రైవర్ పనిచేస్తున్నాడు. ఉపాధి నిమిత్తం కదిరి పట్టణం ఆడపాలవీది పంచాయతీ కా ర్యాలయం సమీపంలో నివసిస్తున్నాడు. ఇతడికి భార్య ప్రవీణ, కుమార్తెలు సా హితి (13), భవ్యశ్రీ(11), కుమారుడు రోషన్ రెడ్డి(4) ఉన్నారు. రమేష్ రెడ్డి స్థానికుడైన ఎస్వీ కన్స్ట్రక్షన్ యజమాని శ్రీకాంత్ రెడ్డి వద్ద 15 ఏళ్లుగా హిటాచి డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. రెండునెలల క్రితం సీటీఎం స్పిన్నింగ్ మిల్లు భవ నాల తొలగింపు, చదును పనుల కోసం రమేష్ రెడ్డి మదనపల్లెకు విచ్చేశాడు. పనులు దాదాపు చివరిదశకు చేరుకున్నాయి. మరో వారం రోజుల పని మా త్రమే మిగిలిఉంది. ఈ క్రమంలో శనివారం పనిచేసి, ఆదివారం పండుగకు ఇంటికి వస్తానని రమేష్ రెడ్డి కుటుంబసభ్యులకు శుక్రవారం రాత్రి సమాచారం ఇచ్చాడు. అయితే శనివారం ఉదయం హిటాచి తో స్పిన్నింగ్ మిల్లులోని పాత భవనాన్ని తొలగిస్తుండగా, శిథిలస్థితిలో ఉన్న పెద్దగోడ ప్రమాదవశాత్తు వాహ నంపై పడిపోయింది. దీంతో రమేష్ రెడ్డి వాహనంలోనే ఇరుక్కుపోయాడు. గమనించిన తోటిపనివారు పోలీసులకు, కాంట్రాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సంఘటనాస్థలానికి చేరుకున్న డీఎస్పీ కొండయ్యానాయుడు, పోలీస్ సిబ్బంది. స్థానికుల సహాయంతో శిధిలాలను తొలగించి, వాహనంలో ఇరుక్కుపోయిన రమేష్ రెడ్డి మృతదేహాన్ని బయటకు తీశారు. శవ పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్ప త్రికి తరలించారు. రమేష్ రెడ్డి భార్య ప్రవీణ ఫిర్యాదుమేరకు తాలూకా పోలీ సులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. కాగా, సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్ప త్రికి చేరుకుని రమేష్ రెడ్డి మృతదేహాన్ని చూసి తల్లడిల్లిపోయారు. గుర్తుప ట్టలేని స్థితిలో శవమై పడి ఉండటాన్ని చూసిన బార్యా, పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపించారు. పోస్టుమార్థం అనంతరం మృతదేహాన్ని కుటుం బభ్యులకు అప్పగించారు.

## రెండు వాహనాలు డీ ఇరువురు డ్రైవర్లకు గాయాలు

### నిలిచిన వాహనాలు..గ్రామస్థుల చొరవతో తొలగిన ట్రాఫిక్

**రాజాంపేట, జనవరి,11, ప్రభాతవార్త**



కడపచెన్నై ప్రధాన రహదారి రా జంపేట మండలం ఊటుకూరు వద్ద శనివారం రెండు వాహనాలెయిన ఐ షర్, లారి డీ కొన్న సంఘటనలో రెండు వాహనాల డ్రైవర్లు గాయప డ్డారు. దీంతో సుమారు గంట పాటు రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతోగ్రామస్తులు జోక్యం చేసుకుని ట్రాఫి క్‌ను నియంత్రించి, ఐశర్వాహనంలో ఇరుకున్న డ్రైవర్ని రక్షించారు.పోలీస్ లు గాయపడిన వారిని చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి కేసు నమో దుచేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## 13న నిర్వహించే ప్రజా ఫిర్యాదుల వేదిక రద్దు

**సబ్ కలెక్టర్ నైదియదేవి**



**రాజంపేట, జనవరి,11, ప్రభాత వార్త**

ఈనెల 13న సోమవారం జరగబోయే ప్రజా ఫి ర్యాదుల పరిష్కార వేదిక రద్దు చేయడం జరిగిందని రాజంపేట సబ్‌కలెక్టర్ వైకోమా నైదియా దేవి శనివా రం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జరగబోయే సంక్రాంతి పండుగ లో భాగంగా మొట్టమొదటి బోగి పండుగ కావడంతో ఆ రోజు జరిగే ప్రజా ఫి ర్యాదుల పరిష్కార వేదికను రద్దు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు గమ నించి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు రావద్దని అదేవిధంగా దివిజన్ లోని అన్ని తహశీల్దారు కార్యాలయాలలో కూడా ఈ కార్యక్రమాలు రద్దు చేయ డం జరిగిందని ప్రతి ఒక్కరు తెలుసు కొవాలనిఆమె ప్రకటన ద్వార తెలియ జేయడం జరిగింది.

## మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే నివాళి

**గుర్రంకొండ, జనవరి 11, ప్రభాతవార్త**



నడింఖండ్రిగ మాజీ స ర్పంచ్ రఘునాథరెడ్డి మృతదే హానికి శనివారం ఎమ్మెల్యే న ల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పూల మాలవేసి నివాళులు అర్పించా రు. ఆయన కుటుంబ సభ్యు లను పరామర్శించారు. సర్పం చ్‌గా వున్నప్పుడు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కొన్ని రోజులుగా అనారోగ్య కారణంగా మృతి చెందినట్లు కటుంబీకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నాయిని జగదీష్‌కుమార్, సుధాకర్, మురళీకృష్ణ, చలమారెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు వున్నారు.

## నేడు మదనపల్లెలో "కుల దహనం" సభ

**మదనపల్లె జనవరి 11 ప్రభాత వార్త**



భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) 13వ వార్షికోత్సవాల్లో భా గంగా ఆదివారం మదనపల్లెలో "కుల దహనం" పేరుతో కుల ని ర్మూలనా చైతన్య సభను నిర్వహి స్తున్నామని, ఈసభకు బాస్ కా ర్యకర్తలు, నాయకులతోపాటు కు ల నిర్మూలనా వాదులు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సం స్థ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు. మదనపల్లె టౌన్, బెం గళూరు రోడ్డులోని కాలనీగేట్ అంబేద్కర్ విగ్రహం వెనుక "డాక్టర్ అంబేడ్కర్ ప్రాంగణం" నందు మధ్యాహ్నం 1230గంటల నుండి "కుల దహనం"సభ" జ రుగుతుందని తెలిపారు. సభలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కళాకారులు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారని శివప్రసాద్ తెలిపారు.

## నీట్ లోమెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయం

**రామాపురం ; జనవరి 11, ప్రభాత వార్త**

2024 విద్యా సంవత్సరంలో నిర్వహించిన నీట్ మెడిసిన్ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులుసాధించిన అన్నమయ్య జిల్లా విద్యార్థిని విద్యార్థులకు శ్రీ సద్గురు దుర్గ మాతాజీ గంగిశెట్టి రంగనాయకమ్మ ఎద్యుకేష నల్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏడాదికి 10000 చొప్పున నాలుగు సంవత్సరా లు ఆర్థిక సాయం (స్కాలర్‌షిప్ ) అందజేస్తామని ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహులు టీవీ సత్యమయ్య ఒక ప్రకటనలో తెలిపారు 20.01.2025 లోపల మీ ర్యాం క్ కార్డు అడ్మిషన్స్ స్లిప్ ఆధార్ కార్డు తీసుకొచ్చి కలవవలసినదిగా కోరారు మరి న్ని వివరాలకు 9441402901 నెంబర్ ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.

## వడ్డెర ఓబన్న సేవలు చిరస్మరణీయం



**పీలేరు జనవరి 11 ప్రభాతవార్త ః**

వడ్డెర స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న సేవలు చిరస్మరణీయమని తెదేపా రాజంపేట పార్లమెంటు మహిళా ఉపాధ్యక్షురాలు రమాదేవి అన్నారు. వడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి నివాళి అ ర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం కోసం బ్రిటీషు వారితో పోరాటులు చేసి ఘన కీర్తిని సంపాదించుకున్న ఓబన్నను స్మరించుకోవడం మ న బాధ్యతని ఆమె అన్నారు. అభివృద్ధిలో పురోగతి లేక సంచార జీవితాన్ని గడుపుతున్న వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆద రణ పథకాన్ని ప్రారంభించి అందరికీ పనిముట్లు, రాయతీ రుణాలు మంజూర య్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి బాబురెడ్డి, స్పోర్ట్స్ మల్లి, బాబు, క్రాంతి కుమార్, సుబ్రమణ్యం, ప్రసా ద్, మల్లెల రెడ్డెన్న, బాలరాజు, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డెర ఓబన్న218 జయంతి వేడుకలు

**ములకలచెరువు, జనవరి11, ప్రభాతవార్త.**

స్వతంత్ర సమరయోధుడు, బ్రిటీష్ పాలకులకు ఎదురు ధీ కొట్టిన వడ్డెర ఓబన్న218 జయంతి వేడుకలను ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఆదేశాల మేరకు ములకలచెరువు మండలం వడ్డెర సంఘం అధ్యక్షులు కోనంగి శ్రీనివాసులు స్థానిక మూడు రోడ్ల కూడలిలో, మరియు తంబాలపల్లి నియోజకవర్గ కేంద్రం లో ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం నిర్వహించారు. సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ వడ్డెర ఓబన్న బ్రిటీష్ పాలకులతో ఎన్నో పో రాటాలు చేసిన వీరుడని కొనియాడారు. అంతేకాకుండా ప్రతి ఏడాది వడ్డెర ఓబ న్న జయంతి వేడుకలను ఒడ్డెర్లు ఘనంగా నిర్వహించాలని కోరారు. ములకల చెరువు మూడు రోడ్ల కూడలిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు నాగమల్లప్ప పాస్టర్ శ్రీనివాసులు, కోనంగ శ్రీనివాసులు, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# ఓబన్న ఉద్యమ పోరాటం భావి తరాలకు స్ఫూర్తిదాయకం



**రాయచోటి, జనవరి 11 ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న ఉద్యమ పోరాటం భావి తరాలకు స్ఫూర్తిదాయకం అని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్లో జిల్లా బిసిసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డిఆర్ఓ మధుసూదనరావు బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి మరియు వడ్డెర కుల సంఘ నాయకులు. స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.... స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వడ్డే ఓబన్న, 11 జనవరి 1807న నంద్యాల జిల్లా, సంజమల మండలంలో జన్మించారని, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా 1845 సంవత్సరంలో జరిగిన ఉద్యమంలో , డ్డె ఓబన్న కీలక పాత్ర పోషించారన్నారు. వడ్డే ఓబన్న, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి సైన్యాధ్యక్షుడిగా ఉండేవారని, ఇద్దరు ఎంతో సన్నిహితంగా మెలిగే వారని పేర్కొన్నారు. శ్రీ వడ్డే ఓబన్న చేసిన త్యాగాలు, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ఎన్నో విజయాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి సురేష్ బాబు, వడ్డెర సంఘ నాయకులు, ఓ పి డియర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి ఈశ్వర్, ఏపీ ఉదయ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ జీవానందం, ఎంఆర్పిఎస్ నాయకులు రామాంజనేయులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయానికి నాంది



**మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త**

కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ రాయల్పాడు నుంచి ముదుమడుగు మీదుగా అటవీ ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మదనపల్లి గ్రామీణ మండలం మిట్టమరి గ్రామ సరిహద్దు వరకు రోడ్డు నిర్మించేందుకు కర్ణాటక రాష్ట్రం శ్రీనివాసపురం ఎమ్మెల్యే వెంకటశివారెడ్డి గారు మరియు కోలార్ పార్లమెంటు సభ్యులు మల్లేష్ గారు మరియు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషలు కర్ణాటక ఆంధ్ర సరిహద్దు అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇరు రాష్ట్రాల ప్రజలకు హామీ ఇచ్చారు. శనివారం కోళ్ల బైలు పంచాయతీ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా గ్రామస్తుల ఆహ్వానం మేరకు కర్ణాటక సరిహద్దు అటవీ ప్రాంతం వరకు మూడున్నర కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం గుండా నడిచి కర్ణాటక సరిహద్దు లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. గతంలో ఏ పాలకులు వెళ్లలేని మార్గము గుండా ఎమ్మెల్యే ప్రయాణించి ప్రజల కష్టాలను స్వయంగా పరిశీలించిన అనంతరం మిట్టమరి గ్రామస్తుల కోరిక మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు తోడ్పాటున అందిస్తానని తెలిపారు. శ్రీనివాసపురం ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి సైతం ఎమ్మెల్యే షాజహాన్ భాష చొరవను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జె.వి. రమణ , సర్పంచ్ ఆనందరెడ్డి, జెసిబి వేణు, రాయచోటి శశి కుమార్, జీవీ నాయుడు, కమలమరి కృష్ణ, సురేందర్ రెడ్డి, గురునాథ్ యాదవ్, జెసిబి ఈశ్వర్ నాయుడు, మేడిపల్లి శంకర్ నాయుడు, శ్యామలమ్మ,బాలు. పూలకుంట్ల హరి బాబు శ్రీనివాసులులు నాయుడు, రెడ్డి రాయలు, చలపతి, ఆంధ్ర కర్ణాటక సరిహద్దు గ్రామాల ప్రజలు, రెవెన్యూ పంచాయతీరాజ్ అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు,

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**బద్వేలు ,జనవరి 11, ప్రభాతవార్త**

రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బద్వేలు నియోజకవర్గ టిడిపి యువనేత రితేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన బి. కోడూరు మండలం ఆనంవారిపల్లెలో పాడి రైతుల కోసం ఏర్పాటుచేసిన గోకుల షెడ్డును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఇచ్చిన హామీలే కాకుండా ఇవన్నీ హామీలను సైతం నెరవేరుస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే పాడి రైతుల కోసం ఏర్పాటుచేసిన గోకుల షెడ్డును పట్టించుకోక పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పథకాన్ని పునరుద్ధరించారన్నారు. పాడి రైతుల సంక్షేమంతో పాటు పశు సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రామమోహన్ రెడ్డి, రమణారెడ్డి, రవీంద్ర రెడ్డి, రామ సుబ్బా రెడ్డి, గోపారపు కేశవరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్ ఆనందరెడ్డి సతీమణి ని పరామర్శించిన జగన్

**పులివెందుల, జనవరి 11, ప్రభాతవార్త :**

డాక్టర్ వైఎస్ అభిషేక్ రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొనడానికి శనివారం పులివెందులకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి వైఎస్ అనందరెడ్డి ఇంటికి వెళ్లి ఆనందరెడ్డి సతీమణి సుశీలమ్మను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలి అని ఆమెకు సూచించారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ వైఎస్ ప్రమీళమ్మ,వైఎస్ అనందరెడ్డి తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అభిషేకుడికి కన్నీటి వీడ్కోలు



**పులివెందుల, జనవరి 11, ప్రభాతవార్త :**

వైఎస్ అభిషేక్ రెడ్డికి వైసీపీ నాయకులు, అభిమానులు, ప్రజలు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు కన్నీటి వీడ్కోలు పలికారు. వైయస్ అభిషేక్ రెడ్డి శుక్రవారం మృతి చెందారు. సందర్శకుల సందర్శనార్థం శనివారం ఉదయం ఆయన భౌతిక దేహాన్ని అంబక పల్లి రోడ్డులోని స్వగృహం నందు ఉంచారు. విదేశాల్లో, దూర ప్రాంతాల్లో వుండే వైఎస్ కుటుంబ సభ్యులు తరలి వచ్చారు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అభిషేక్ రెడ్డి యుక్త వయస్సు లోనే అకాల మరణం చెందడంతో వైఎస్ కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. శనివారం మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనలు అనంతరం స్వగృహం నుంచి పట్టణ పుర వీధుల గుండా డిగ్రీ కళాశాల రోడ్డు లోని వైఎస్ కుటుంబం సమాధి తోట వరకు అంతిమ యాత్ర కొనసాగింది. ఈ అంతిమ యాత్రలో కుటుంబ సభ్యులు పాల్గొనగా భారీ ఎత్తున ప్రజలు పార్టీ నాయకులు అభిమానులు తరలి వచ్చారు.అంతిమ యాత్రను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దగ్గరుండి నిర్వహించారు.

## నల్లగంగమ్మకు పూజలు



**సుండుపల్లి, జనవరి11,ప్రభాతవార్త:**

మండలం జి రెడ్డివారిపల్లి నందు వెలసిన నల్లగంగమ్మ తల్లి తిరుణాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు వచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకొన్నారు. శనివారం రాత్రి తేది రాత్రికి బాణాసంచాలతో చాందిని బండ్లు ఊరేగింపు మరియు మిఠాయి అంగళ్ళు ఉంటాయని గ్రామస్తులు తెలియజేసినారు.

## కోడిపందే రాయుళ్లు అరెస్ట్

**వీరబల్లి, జనవరి 11, ప్రభాతవార్త:**

మండలంలోని గురప్ప గారి పల్లి పంచాయతీలో నగిరిలో శనివారం కోడిపందెం ఆడుతుండగా సమాచారం మేరకు వీరబల్లి ఇన్చార్జి ఎస్ఐ శ్రీనివాసులు వీరబల్లె పోలీస్ సిబ్బందితో కలిసి వెళ్లి కోడిపందే రాయుళ్లను అదుపులోనికి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా నాలుగు కోళ్లు, రెండు కోడి కత్తులు ,రూ.20,100 లు నగదు స్వాధీనం చేసుకున్నారని వారు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మినీ గోకులాలతో పాడి రైతులకు మరింత ప్రయోజనం



**చిట్వేలి జనవరి 11 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మినీ గోకులాలతో పాడి రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు అరవ శ్రీధర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిల్లవాండ్లపల్లి, పోల్లోపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన మినీ గోకులాలను యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాడి రైతుల కోసం అధిక నిధులు వెచ్చించి ఎండ, వానల నుంచి పశువులను సంరక్షించే విధంగా శాశ్వత నిర్మాణాలను చేపట్టడం గొప్ప విషయం అన్నారు. పశు శాఖ, ఉపాధి అధికారులు సమన్వయంతో మండలంలో కేటాయించిన మినీ గోకులాల నిర్మాణాలను త్వరితగతిగా పూర్తి చేయాలని చూసించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మోహన్ కృష్ణ ఎంపీడీవో మోహన్, ఏపీవో చంద్రకళ, ఈసీ ఓబులేసు, పశు ఆరోగ్య అధికారిని డాక్టర్ భువనేశ్వరి, స్థానిక కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లేల గ్రామంలో గోకులాలు ప్రారంభం

**తొండూరు, జనవరి 11, ప్రభాతవార్త :**

మండలంలోని మల్లేల లో సంపద సృష్టి విధానంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ముందుచూపుతో పనిచేస్తున్నారని, నిత్యం ప్రజలకోసం ఆలోచించే అటువంటి వ్యక్తి రాష్ట్రానికి నాయకుడు కావడం నిజంగా ఏపీకి వరం. కూటమి ప్రభుత్వం రైతులకోసం నిర్మించిన గోకులం షెడ్లను అధికారులు , తొండూరు మండల ఇంచార్జి శివ మోహన్ రెడ్డి , మల్లేల మాజీ సర్పంచ్ చింతకుంట నాగిరెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యుడు పందిల్లపల్లి సూర్యనారాయణ రెడ్డి, టీడీపి కూటమి కుటుంబ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. తాజాగా ప్రారంభించిన గోకులం షెడ్లు, కోళ్ల పెంపకం కోసం కోళ్ళ ఫారాలు నిర్మించడం జరిగిందని, స్థానిక రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలి. రైతులు వ్యవసాయంలో వినూత్న విధానాలు అవలంభించాలి, నానాటికీ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సాగు చేపట్టాలని, తద్వారా అన్నదాతల ఆదాయం పెరుగుతుందన్నారు. కేవలం భూమినే నమ్ముకోకుండా, గేదెలు.. మేకలు.. కోళ్ల పెంపకం లాంటివి చేపట్టాలని, వాటికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై రుణాలు ఇస్తుంది. ఇటువంటి వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయార్జన దిశగా ఆలోచించాలి. గత ప్రభుత్వం ధాన్యం సేకరణలో కూడా అవినీతికి పాల్పడిందని, కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిపి, రైతులకు సకాలంలో డబ్బు చెల్లిస్తుంది. ప్రతి కుటుంబం ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని కొనియాడారు.



## కడప నగర వెస్ట్ జోన్ అధ్యక్షుడిగా వీరబల్లి నాగేంద్రారెడ్డి



**కడప ప్రభాతవార్త: ప్రభాతవార్త**

వైసీపీ కడప నగర వెస్ట్ జోన్ అధ్యక్షుడిగా వీరబల్లి నాగేంద్రారెడ్డి నియమితులయ్యారు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి నియమించడం జరిగింది నాగేంద్ర రెడ్డి మాట్లాడుతూ తాను పార్టీ స్థాపించినప్పటి నుండి పనిచేస్తున్నానని తనకు మునుపు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులుగా నియమించారు మరల నేడు వెస్ట్ జోన్ అధ్యక్షుడిగా నియమించడమైనదని పార్టీ కోసం, ప్రజా సమస్యల గుర్తించి ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కార దేశంగా పోరాటం చేస్తామని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కడప నగర వెస్ట్ జోన్ అధ్యక్షుడిగా నియమించిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డికి, ఎంపీ అవినాష్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష మేయరు సురేష్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు 40వ డివిజన్ నుండి 51 డివిజన్ గల వైసిపి కార్పొరేటర్లు లకు వైసిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## పూజలన్నిట్లో గోపూజ గొప్పది



**నిమ్మనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త.**

పూజలన్నిటిలో ను గోపూజ గొప్పదని రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రయోగాత్మకంగా చేపడుతున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన గోకులాలు గ్రామాల్లో పాడి రైతులకు శుభసూచికమనే ఎమ్మెల్యే షాజహాన్ భాష అన్నారు. శనివారం నిమ్మనపల్లి మండలం బండ్లపై పంచాయతీలో గోకులాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లక్ష్మన్న గ్రామస్తులు మంగళ వాయిద్యాలతో బాణాసంచా పేల్చుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూగ జీవులను కాపాడాలని ఉద్దేశంతో ఎండకు వర్షానికి ఉపయోగపడే విధంగా ఎంపీడీవో పరమేశ్వర్ రెడ్డి తెలిపారు మానవులకు గోవు సాదు జంతువు అని గోవు వలన కలిగే ప్రయోజనాలను ఏపీ ఓ రమేష్ వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్జే వెంకటేష్ రామకృష్ణ మల్లికార్జున శ్రీపతి సుజాత మల్లప్ప రెడ్డప్ప పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు



**సిద్దవటం, జనవరి 11, ప్రభాతవార్త:**

సిద్దవటం స్థానిక శ్రీ నలంద ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించామని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటగా విద్యార్థినీ విద్యార్థులకు ముగ్గుల పోటీలు, సీనియర్స్, జూనియర్ మరియు సబ్ జూనియర్లకు మూడు కేటగిరిలలో 64 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. భోగి పండగ సందర్భంగా భోగి మంటలు, పొంగిళ్లు, విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ద్వారా భోగి పండ్లను వేసి ఆశీర్వదించారు. ముఖ్య అతిథులుగా ఏపీజీబీ సిద్దవటం మేనేజర్ గంగాదేవి, ఉప్పరపల్లె మేనేజర్ శ్రీవిద్యలు విచ్చేసి పండగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా ఎస్వీబీవీడీ సభా హైస్కూలు ఎండీ మధుసూదన్ వ్యవహరించారు. పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఈ వేడుకలలో మా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే వారందరికీ ముందస్తు సంక్రాంతి వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ చిన్న దుర్గన్నకు పీహెచ్‌డి డాక్టరేట్



**దువ్వూరు, జనవరి 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పుల్లారెడ్డిపేటలో గల శ్రీ శ్రీనివాస జూనియర్ కాలేజి ఎఫ్ఏసి ప్రిన్సిపాల్ సుమాల చిన్న దుర్గన్నకు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పీహెచ్‌డి డాక్టరేట్ ప్రధానం చేసింది. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగంలో పరిశోధనలు చేసినందుకు గాను చిన్న దుర్గన్న పిహెచ్‌డి డాక్టరేట్‌ను అందుకున్నారు. ఈయన అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏసీఆర్ దివాకర్ రెడ్డి పర్యవేక్షకులుగా, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ బి.ఆనంద నాయుడు సహ పరవేక్షకులుగా వ్యవహరించగా, భారతదేశం-పాకిస్థాన్ సంబంధాలు, ద్వైపాక్షిక శాంతి ప్రక్రియలో ఒక అధ్యయనం అన్న అంశంపై పరిశోధనలు చేశారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ చిన్న దుర్గయ్యను విభాగం ఆచార్యులు, పరిశోధకులు, కళాశాల కరస్పాండెంట్ ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ యం.రామచంద్రారెడ్డి, సహ లెక్చరర్స్ మాధవి, పద్మావతి, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు అభినందించారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



**చిట్వేలి, జనవరి 11, ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రఘురాం హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ కోడిపందాలు నిర్వహిస్తూ పట్టుబడితే కేసులతో పాటు కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే పలు కోడిపందాలు జరుగు స్థలాలను గుర్తించామన్నారు. కోడిపందాల రాయుళ్లపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. జూదం, చట్టరయిత అసంఘాకిక కార్యక్రమాలు నిర్వహించడం నిషిద్ధమని, అట్టి చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని మండల ప్రజలకు ఎస్ఐ రఘురాం సూచించారు.

## రూపాయి పతనం ప్రమాద కరం



**వేంపల్లి, జనవరి 11, ప్రభాతవార్త :**

ప్రపంచ మార్కెట్లో రోజు రోజుకీ మన రూపాయికి విలువ లేకుండా పోతుండడం శోచనీయం, ప్రమాదకరం అని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డి అన్నారు. వేంపల్లి లో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తాజాగా డాలరుతో రూపాయి మారకం విలువ ఎన్నడూ లేని విధంగా 86 కు పడిపోయిందన్నారు. దేశ చరిత్రలోనే ఇది అత్యంత కనిష్ట స్థాయి అన్నారు. 2014 లో కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి ఒక అమెరికన్ డాలర్ విలువ రూ.62.33గా ఉందని, ఆనాడు మోడీ తదితర బిజెపి నాయకులు తీవ్రంగా విమర్శించారని, .తాము అధికారంలోకి వస్తె రూపాయిని బలోపేతం చేస్తామని చెప్పారన్నారు. కానీ బిజెపి అధికారం లోకి వచ్చాక రూపాయి విలువ మరింత పతనమైందన్నారు. ఈ పతనం ఇంతటితో ఆగేటట్లు కనిపించడం లేదని, .మరింత పతనమయ్యేటట్లు కనిపిస్తోందన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ప్రమాదంలో చిక్కుకుంటుంది. రూపాయ్ మరింత పతనం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

## ఉపాధిహామీలో రూ. 20లక్షలు అవినీతి

### ముగ్గురు క్షేత్రసహాయకులు సస్పెండ్

### ఓ టిఎ, ముగ్గురు క్షేత్రసహాయకులు తాత్కాలిక తొలగింపు



**గుర్రంకొండ, జనవరి 11, ప్రభాతవార్త**

గుర్రంకొండ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంక్రింద చేపట్టిన ఉపాధి పనులలో రూ. 20 లక్షల అవినీతి జరిగినట్లు సామాజికతనిఖీ బృందం నిగ్గు తేల్చింది. శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సామాజిక తనిఖీ బహిరంగ సమావేశము నిర్వహించారు. ఉపాధిహామీ పథకం క్రింద ఏప్రిల్ 1,2023, నుండీ మార్చి 31, 2024 వరకూ జరిగిన ఉపాధి పనులను ఏడు రోజులుగా నిధుల వినియోగంపై అధికారులు పనులను పరిశీలించి నిగ్గు తేల్చిన వివరాలను ఈ బహిరంగ సమావేశంలో వెల్లడించారు. మండలంలో 15 గ్రామ పంచాయితీలకు గానూ రూ. 20 లక్షలు అవినీతి జరగడంతోపాటు ముగ్గురు క్షేత్రసహాయకులను సస్పెండ్ చేయగా, అమిలేపల్లి క్షేత్ర సహాయకున్ని రికవరి రూ. 10లక్షలు ఒకే గ్రామానికి రావడంతో విధుల నుండీ పూర్తిగా తొలగించగా, ఓ సాంకేతిక సహాయకులైన రవికుమార్‌ను, ఎల్లుట్ల శంకరయ్య, శెట్టివారిపల్లి సిమ్రాన్‌ను తాత్కాలికంగా తొలగించడం జరిగింది. నిధుల దుర్వినియోగంలో వాలంటీర్ల పేర్లను మస్టర్‌లో సంతకాలతో డబ్బులు డ్రా చేయగా, చనిపోయినవారి పేరుతో డ్రా చేశారని, ఉద్యోగస్తుల పేరుతో నిధులు డ్రా చేసినట్లు బహిరంగసభలో వెల్లడించారు. ఈ ఇరవైలక్షలలో రూ. 39వేలు రికవరి చేసినట్లు సామాజిక తనిఖీ బృందం సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ కె. వెంకటేశులు, ఎపిఒ జయరాంరెడ్డి, ఎస్ఆర్‌పి సుబ్బారావు, డిఆర్‌పి మల్లేశ్, నరేష్, సుధాకర్, నరేంద్రబాబు, అనిల్, నాగిరెడ్డి, చెన్నయ్య, నాగార్జున తదితర అధికారులు, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు



**కడప కార్పొరేషన్ జనవరి 11 ప్రభాతవార్త:**

శనివారం ఉ.11 గం.లకు కడప శిల్పారామంలో మహిళా మణులకు సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించినట్లు పరిపాలన అధికారి పి. శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇందులో 44 మంది స్త్రీలు పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలలో చుక్కల ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈ ముగ్గుల పోటీకి జడ్జిలు పవన్, వర్మ, తనుజ వ్యవహరించారు. ప్రథమ బహుమతి కడప కు చెందిన జి.రమ్య రెడ్డి రూ.5,000, ద్వితీయ బహుమతి కడప కు చెందిన కె. సుప్రజ రూ. 3,000, తృతీయ బహుమతి జి.సునీత రూ.2,000 లకు అందించామని చెప్పారు. విజేతలకు మన్ మందిర్ షాపింగ్ మాల్ వారిచే ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మిస్సా మూవీ, కాంటినెంటల్ కాఫీ వారిచే కన్సలేన్స్ ప్రైజ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## మదనపల్లిలో ఎమ్మెల్యే వార్డుబాట



**మదనపల్లి, జనవరి 11(ప్రభాతవార్త )**

పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా శనివారం వార్డ్ బాట చేపట్టారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటించి సమస్యలను ప్రజల నుంచిఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజలు శానిటేషన్, రోడ్లు, కల్వర్టుల గురించి విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల విన్నవించిన సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వడ్డెర ఓబన్న జయంతి ఉత్సవాల్లో పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వడ్డెర ఓబనను ఆదర్శంగాతీసుకోవాలన్నారు. వడ్డెర సంఘం నాయకులు చౌడేశ్వరి రింగ్ రోడ్డు నుంచి కదిరి రోడ్డు మీదుగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున వడ్డెర సంగం నాయకులు పాల్గొని జయంత్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రూరల్ మండలంలోని మిట్ట మర్రి ప్రాంతంలో పర్యటించి ప్రజలు కోరిక మేరకు రోడ్డు సమస్యను పరిశీలించారు. నూతన రోడ్డు ఏర్పాటుకు చర్యలుచేపడతారని ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గరుడ సేవ ఉత్సవాలు



**పీలేరు జనవరి 11 ప్రభాతవార్త :**

పట్టణ శివారు కోటపల్లిలో గత రెండు రోజులుగా ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు జరిగినట్లు ఆలయ ఛైర్మన్ శ్రీనాథ్ రెడ్డి, ఆలయ మెంబర్ హార్డ్‌వేర్ షాపు నిర్వాహకులు రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న శుక్రవారం వైకుంఠ ఏకాదశి కావడంతో శుక్రవారం, శనివారం కోటపల్లిలో పండగ వాతావరణం నెలకొంది. నేడు శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకిలో బాజా భజంత్రీలు, మేళ తాళాలతో కన్నుల పండుగగా గ్రామంలో గరుడ వాహనంపై విహరిస్తారని వారు తెలిపారు. భక్తాదులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకొని, మొక్కుబడులు తీర్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని కార్యక్రమాన్ని తిలకించి పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు.

## జాతీయ స్థాయికి నిమ్మనపల్లి మండల విద్యార్థులు

**నిమ్మనపల్లి, జనవరి 11 ప్రభాతవార్త**

మండలంలోని రెడ్డివారి పల్లి పంచాయతీలో గల మోడల్ స్కూల్ విద్యార్థినులు ఇద్దరూ షూటింగ్ బాల్ లో జాతీస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మూర్తి తెలిపారు శనివారం ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న భవ్య శ్రీ సంధ్యలో గత నెల షూటింగ్ బాల్ పోటీలో జాతీయస్థాయికి ఎంపికయ్యారన్నారు ఈ నెల 17 18 19 తేదీల్లో జరిగే జాతీయస్థాయిలో పోటీల్లో వారు పాల్గొననున్నారు.

